ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
మంగళవారం 3 సెప్టెంబరు 2024

జిల్లాల వారీగా సగటు వర్షపాతం..

జిల్లా	ఆదివారం	సోమవారం
మహబూబాబాద్	29.67 సెం.మీ	39.40మి.మీ
వరంగల్	15.10 సెం.మీ	53.05మి.మీ
ములుగు	11.30 సెం.మీ	42.20మి.మీ
హనుమకొండ	6.95 సెం.మీ	37.10మి.మీ
జనగామ	5.70 సెం.మీ	0.80మి.మీ
భూపాలపల్లి	2.70 సెం.మీ	28.20మి.మీ


మహబూబాబాద్ మున్నేరు వాగు వద్ద దెబ్బ తిన్న రోడ్డు


ములుగు జిల్లా తాడ్వాయి మండలం ఇందిరానగర్‌లో పొలాల్లో ఇసుకమేటలు


భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో నీట మునిగిన పత్తి చేను


జనగామ మండలం గానుగుపహాడ్ శివారులోని కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలిస్తున్న కలెక్టర్


కేసముద్రంలో ధ్వంసమైన వెంకటగిరి రోడ్డు


నెక్కొండ మండలంలో దెబ్బతిన్న పత్తిపంట

వాన బీభత్సం.. తీరని నష్టం

- భారీ వర్షంతో ఉమ్మడి వరంగల్ జిల్లా అతలాకుతలం
- వరదకు దెబ్బతిన్న పంటలు, రోడ్లు
- పొలాల్లో ఇసుక మేటలతో రైతుల కన్నీళ్లు

(ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్)

భారీ వర్షాలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీభత్సం సృష్టించడంతో తీరని నష్టం మిలిగింది. అనేక చోట్ల వాగులు, వంకలు చెరువులు ఉప్పొంగడంతో పాటు వరద తీవ్రతకు పలుచోట్ల పంటలు నీట మునిగాయి. పొలాల్లో ఇసుకమేటలు వేశాయి. అనేక చోట్ల వాగులపై వంతెనలు, అంతర్గత, ప్రధాన రహదారులు ధ్వంసమయ్యాయి. చెరువు కట్టలు తెగిపోయాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు భారీ నష్టమే వాటిల్లింది.

మహబూబాబాద్ జిల్లాలో సుమారు 27,639 ఎకరాల్లో పంటలు నీటిపాలయ్యాయి. మహబూబాబాద్ జిల్లాలో 1,590చెరువులు ఉండగా అందులో 53చెరువుల కట్టలు తెగిపోయాయి. పాలేరు, ఆకేరువాగులపై మూడు చెక్‌డ్యాంలు కొట్టుకుపోగా, వరద ఉధృతి తగ్గితే మరికొన్ని బయటపడే అవకాశం ఉంది. అలాగే జిల్లా వ్యాప్తంగా 15ప్రాంతాల్లో అర్‌అండ్‌బీకి చెందిన అనేక రోడ్లు కోతకు గురయ్యాయి. సుమారు 28వేల ఎకరాలు నీటమునిగినట్టు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక నిర్ధారణ కొచ్చినట్టు తెలుస్తోంది. మహబూబాబాద్ పట్టణంలో వర్షబీభత్సంతో దెబ్బతిన్న రోడ్లను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి పరిశీలించారు. వారి వెంట అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆర్డీవో అలివేలు, మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ఉన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నెరు వాగు వద్ద విరిగిన విద్యుత్ స్తంభాలను టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి పరిశీలించారు. జిల్లాలో 400 విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయని, కొన్నిచోట్లఫీడర్ చానళ్లు దెబ్బతిన్నాయని, 11 సబ్ స్టేషన్‌లలోకి నీళ్లు వచ్చాయని, పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని ఆయన వెల్లడించారు. మహబూబాబాద్ మండలం రాళ్లవాగులో ఆదివారం రాత్రి డీసీఎం వ్యాను కొట్టుకుపోయిన ఘటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రికి చెందిన నాగభూషణం అచూకీ ఇంత వరకు లభించలేదు. తొర్రూరు మండలం వెంకటపురం వాగులో గల్లంతైన వ్యక్తి చిన్న సోమయ్య మృతదేహాన్ని సోమవారం పోలీసులు వెలికితీశారు.


హనుమకొండ బస్టాండ్ ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్డు

రెండురోజుల పాటు కుండపోత వాన తీవ్ర నష్టాన్ని మిగల్చగా.. సోమవారం మోస్తరు జల్లులు మాత్రమే పడ్డాయి. దీంతో ములుగు జిల్లా తేరుకుంటోంది. వరదల భయంతో బిక్కుబిక్కుమన్న లోతట్టు ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. వాగుల ఉధృతి క్రమంగా తగ్గుముఖం పడుతున్నా వందలాది మంది పునరావాస కేంద్రాల్లోనే తలదాచుకుంటున్నారు. తాడ్వాయి మండలం మొండెలతోగు, జలగలంచ వద్ద జాతీయ రహదారి వరదలకు ధ్వంసం కావడంతో శనివారం సాయంత్రం

మిగతా 7వ పేజీలో..


నేడు మహబూబాబాద్ జిల్లాకు సీఎం రేవంత్‌రెడ్డి

మరిపెడ, నెల్లికుదురు మండలాల్లో సందర్శనకు ఏర్పాట్లు

మహబూబాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలతో అతలాకుతలమైన మహబూబాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం పర్యటించనున్నారు. సోమవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన తిరుగు ప్రయాణంలో మహబూబాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న జిల్లా అధికార యంత్రాంగానికి మరిపెడ, నెల్లికుదురు మండలాల్లోని వరద బీభత్స ప్రాంతాల్లో సీఎం సందర్శించేలా ఏర్పాట్లు చేశారు. భారీ వర్షంతో మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం హైలెవల్ వంతెనకు ఇరువైపులా అప్రోచ్‌రోడ్డు కొట్టుకుపోవడంతో ఈ దారిలో రాకపోకలు స్తంభించాయి. మరోపక్క నెల్లికుదురు మండలం రావిరాలలో చెరువు తెగడంతో తీవ్రంగా పంటల నష్టం వాటిల్లింది. ఈ రెండు గ్రామాల్లో సీఎం పర్యటించనున్నారు.

నీటమునిగిన పంటలు.. కొట్టుకుపోయిన బ్రిడ్జి

జిల్లాలో భారీ వర్షంతో అపార నష్టం వాటిల్లింది. అధికారుల ప్రాథమిక నివేదిక మేరకు దాదాపు 28వేల ఎకరాలు నీట మునిగాయి. 15 ప్రధాన రోడ్లు కోతకు గురయ్యాయి. మహబూబాబాద్ నుంచి కురవి మీదుగా ఖమ్మం వెళ్లే రోడ్డులోని ముల్కలపల్లి హైలెవల్ వంతెన 8 పిల్లర్ల మీద స్లాబ్ కొట్టుకుపోయింది. మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం, ఉగ్గంపల్లి హైలెవల్ వంతెనలకు ఇరువైపులా అప్రోచ్‌రోడ్లు కొట్టుకుపోవడంతో మరిపెడ, సూర్యాపేట, ఖమ్మం తదితర ప్రాంతాల నుంచి మహబూ బాబాద్‌కు రవాణా సౌకర్యాలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క సోమవారం వర్ష బీభత్స ప్రాంతాలను అధికారులతో కలిసి సందర్శించి పరిస్థితిని రేవంత్‌రెడ్డికి వివరించిన క్రమంలో సీఎం మహబూబాబాద్ జిల్లాలో పర్యటించాలని నిర్ణయించుకున్నారని సమాచారం.




ఇంటికన్నె సమీపంలో రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు చేస్తున్న యంత్రాలు

యుద్ధ ప్రాతిపదికన ట్రాక్ మరమ్మతులు

- ఇంటికన్నె వద్ద రైల్వే ట్రాక్ వేలాడుతున్న ప్రాంతంలో 8 ప్రొక్లెయినర్లతో వేగంగా పనులు
- పరిశీలించిన రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

వివరాలు : 7లో..

అధైర్యం వద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది

- అధికారులు సేవా దృక్పథంలో పనిచేయాలి
- ముందస్తు ప్రణాళికతో తగ్గిన నష్టం
- ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలి
- ముంపు ప్రాంతాల పర్యటనలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క


కేసముద్రంలో ముంపు బాధితులను ఓదార్చుతున్న మంత్రి సీతక్క



మాట్లాడుతున్న అంబర్ కిషోర్ ఝా

సైబర్ నేరగాళ్ల అరెస్టు

- రూ.15 కోట్ల మేర మోసం
- చెక్ బుక్కులు, క్రెడిట్, డెబిట్ కార్డులు, పెన్ డ్రైవ్‌ల స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీపీ

వరంగల్ క్రైం, సెప్టెంబర్ 2 : తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించవచ్చని దేశ వ్యాప్తంగా రూ.15 కోట్ల మేర దండుకున్న సైబర్ నేరస్థుల జంటను వరంగల్ కమిషనరేట్ సైబర్ విభాగం పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రం తాంబరం పట్టణానికి చెందిన జసిల్(38), ప్రీతి(32) ఇద్దరు సైబర్ నిందితులు కొంతకాలంగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించవచ్చని తప్పుడు వెబ్‌సైట్లు సృష్టించి డబ్బులు వసూల్ చేసినట్లు తెలిపారు. తప్పుడు ఖాతాల్లో జమైన డబ్బులు డ్రా చేసుకుని జల్సాలు చేసేవారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే హనుమకొండకు చెందిన ఒకరు నేరస్తుల మాటలు నమ్మి రూ.28 లక్షలు పెట్టుబడి పెట్టి మోసపోయినట్లు ఆయన తెలిపారు. మోసపోయిన వ్యక్తి సైబర్ క్రైం విభాగం పోలీసులను ఆశ్రయించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. సైబర్ క్రైం ఏసీపీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించి తమిళనాడులో ఇద్దరు నేరస్థులను అరెస్టు చేసినట్లు ఆయన అన్నారు. వీరిద్దరు దేశ వ్యాప్తంగా 150కి పైగా సైబర్ నేరాలకు పాల్పడి రూ.15 కోట్లకు పైగా కాజేసినట్లు కమిషనర్ వివరించారు. తెలంగాణలో 15 నేరాల్లో రూ.3 కోట్లు వసూల్ చేసినట్లు ఆయన తెలిపారు. అరెస్టు చేసిన ఇద్దరి నుంచి చెక్కు బుక్కులు, క్రెడిట్, డెబిట్ కార్డులు, పెన్ డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. విచారణలో వీరికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వారి వివరాలు సేకరించి అరెస్టు చేయనున్నట్లు సీపీ తెలిపారు. విలేకర్ల సమావేశంలో డీసీపీ రవి, సైబర్ క్రైం ఏసీపీ విజయ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్‌ఐలు చరణ్‌కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- 9న సీఎం రేవంత్ చేతులమీదుగా కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం
- ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి


మాట్లాడుతున్న అజిత్‌రెడ్డి

హనుమకొండ కలెక్టరేట్, సెప్టెంబరు 2 : హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో చేపట్టిన, చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి ఆదేశించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ఇతర అభివృద్ధి పనులపై కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. కుడా ఆధ్వర్యంలో హనుమకొండలోని బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం, ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ, వరంగల్ బస్టాండ్ నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ, స్మార్ట్‌సిటీ, ఎయిర్‌పోర్ట్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ప్రతిపాదిక వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు, ఆక్సిజన్ పార్క్ పురోగతి గురించి ఈ సందర్భంగా అజిత్‌రెడ్డి హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో చర్చించారు. అదేవిధంగా రెండు జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలు, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అజిత్‌రెడ్డి మా ట్లాడుతూ రెండు జిల్లాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయ డంలో కలెక్టర్లు ముందుండి పనులు చేయించాలని సూచించారు. ఈ నెల 9వ తేదీ వరకు కాళోజీ కళాక్షేత్రం పనులు పూర్తి చేయాలని సం బంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమా వేశంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద, గ్రేటర్ వరంగల్ ము న్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీవాకడే, జిల్లా అదనపు కలె క్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, నర్సంపేట ఆర్డీవోలు, మున్సిపల్, ఆర్ అండ్‌బీ, సాగునీటి పారుదల, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

వరంగల్ కార్పొరేషన్ : గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయ ఆవరణలో చేపడుతున్న నూతన భవన నిర్మాణ పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక వ్యక్తిగత ప్రతినిధి అజీత్‌రెడ్డితో పాటు వరంగల్ కలెక్టర్ సత్యశారదాదేవి, నగర మేయర్ గుండు సుధారాణి కలిసి సోమవారం సందర్శించారు. బల్దియా పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అజీత్‌రెడ్డికి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బల్దియా పీఆర్‌వో అయూబ్‌తో పాటు బల్దియా అధికారులు ఉన్నారు.

9న కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించనున్న సీఎం

పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఈ నెల 9న సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్నారని ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్టు తెలిపారు.

ఆల్ ద బెస్ట్ దీప్తి

- పారాలింపిక్స్‌లో పతకం సాధించాలని ఆశాభావం

పర్వతగిరి, సెప్టెంబరు 2 : పారాఒలింపిక్స్‌లో పాల్గొంటున్న అథ్లెట్ జీవంజి దీప్తి పతకం సాధించాలని ఆర్డీఎఫ్ వనితా అచ్యుతపాయ్ కళాశాల విద్యార్థులు ఆశిస్తున్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడకు చెందిన దీప్తి సోమవారం రాత్రి పారిస్‌లో జరిగే 400 మీటర్ల పరుగుపందెంలో తలపడనుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచి స్వర్ణపతకం సాధించాలని కోరుతూ సోమవారం కళాశాల ఎదుట దీప్తి ఫ్లెక్సీ ఏర్పాటు చేసి 'ఆల్ ది బెస్ట్ దీప్తి' అని చెప్పారు. కళాశాల విద్యార్థులతో పాటు దీప్తి తల్లిదండ్రులు, గ్రామస్థులు, మండల ప్రజలు దీప్తి పతకం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్, వైస్‌ప్రిన్సిపాల్ ఎ.రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.


దీప్తికి ఆల్ ద బెస్ట్ చెప్తున్న విద్యార్థులు


చెరువు కట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

కోనారెడ్డి చెరువు అభివృద్ధికి రూ.100 కోట్లు

- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తా: ఎమ్మెల్యే

వర్ధన్నపేట, సెప్టెంబరు 2 : వర్ధన్నపేట పట్టణ శివారులోని కోనారెడ్డి చెరువు అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. సోమవారం కోనారెడ్డి చెరువు కట్టకు మూడుచోట్ల లీకేజీ అవుతున్న సమాచారం అందుకున్న ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి కట్టను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువు శాశ్వత అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలను కలిసి నిధులను తీసుకొస్తానన్నారు. కట్టకు వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మాని శేఖర్‌రావు, కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, ఎండీ.అన్వర్, చీటూరి రాజు, ఆంగోత్ అరుణ, కొండేటి మహేందర్, నాంపెల్లి రవీందర్, ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న, చోటే మియా, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గత పాలకులు అందినంత దండుకున్నారు: స్వర్ణ

కోనారెడ్డి చెరువును గత పాలకులు కల్పతరువుగా మార్చుకుని తూతూ మంత్రంగా పనులు చేపట్టి అందినంత దండుకోవడమే లక్ష్యంగా పనిచేశారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్‌రావు ఆరోపించారు. సోమవారం వర్ధన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి నామమాత్రపు పనులు చేసి నిధులు దండుకుందన్నారు. కట్టు కాలువలో పూడుకుపోయిన మట్టి, చెత్తా చెదారాన్ని తొలగించక పోవడంతో నీటి ప్రవాహానికి అడ్డుపడి పలుచోట్ల గండ్లు పడ్డాయన్నారు. చెరువు అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి నిధులు కేటాయించేలా చేస్తామన్నారు. చెరువు భూములు ఆక్రమించిన వారు ఎంతటివారైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ.అఫ్సర్, షబ్బీర్, చిదురాల ఎల్లగౌడ్, మంజూర్ ఉన్నారు.


మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



శ్రీవారిని దర్శించుకున్న మార్నేని దంపతులు

హనుమకొండ సిటీ, సెప్టెంబరు 2: తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్, అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ దంపతులు దర్శించుకున్నారు. సోమవారం వారు స్వామివారిని దర్శించుకున్నారు.







విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 2 : చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో దేశ భక్తిని పెంపొం దించాలని సెన్సార్ బోర్డు మెంబర్ ఆకుల నాగేశ్వర్ అన్నారు. సోమవారం బాలసము ద్రంలోని సామాజగన్మోహన్ ఆ కార్యక్ర మాన్ని చేపడుతున్న భారత్ వికాస్ పరిషత్ ఆధ్వ ర్యంలో దేశభక్తి బృందగీతాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగేశ్వర్‌రావు పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొం దించే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న భారత్ వికాస్ పరిషత్‌ను అభినందించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆహుతుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్‌కుమార్, సెక్రెటరీ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

8న టీపీయూఎస్ గురుపూజోత్సవం

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 2 : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) ఆధ్వర్యం లో ఈ నెల 8న గురుపూజోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు రెండు జిల్లాల ప్రతినిధులు సతీష్, శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని సామాజగన్మోహన్ స్మారక భవనంలో ఆదివారం ఉద యం 10 గంటలకు టీపీయూఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రెండు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు కోరారు.

తప్పిపోయిన వృద్ధురాలు

● చేరదీసిన పోలీసులు ● కుటుంబ సభ్యులకు అప్పగింత


వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

మడికొండ, సెప్టెంబరు 2: ఇంటి నుంచి బయటకు వచ్చి అడ్రస్ మర్చిపోయిన వృద్ధురాలిని గుర్తించిన పోలీసులు ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మడికొండకు చెందిన తలగాని సరోజ అనే వృద్ధురాలు సోమవారం ఇంటి నుంచి బయటికి వచ్చింది. వృద్ధురాలు కావడంతో వయసు రీత్యా అడ్రస్ మర్చిపోయి తిరిగి ఇంటికి వెళ్లలేక అక్కడక్కడ తిరుగుతూ ఉంది. ఈ విషయం తెలిసిన పలువురు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన స్థానిక ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ బాధితురాలిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకు వచ్చి వివరాలు తెలుసుకుని ఆమె కుమారుడు సంతోష్‌కు అప్పగించారు. ఈసందర్భంగా బాధిత వృద్ధురాలి కుమారుడు సంతోష్ ఇన్‌స్పెక్టర్ కిషన్, ఎస్సైలు రాజబాబు, దివ్య, హెడ్ కానిస్టేబుల్ జయరాజ్, పోలీసులను అభినందించారు.



6న జాబ్ మేళా

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 2: జిల్లా ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా ఉపాధి కల్పనాధికారి సీహెచ్. ఉమారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ హైదరాబాద్‌లో వర్చువల్ కేర్, ఎస్ బ్యాంక్ హైదరాబాద్‌లో సీనియర్ ఆఫీసర్, ముత్తూట్ ఫైనాన్స్ హైదరాబాద్, వరంగల్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ల ఉద్యోగాలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 22 నుంచి 35 ఏళ్ల వయస్సు గల అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని ఆమె తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు శుక్రవారం ఉదయం 11 గంటలకు ములుగురోడ్‌లోని ప్రభుత్వ ఐటీఐలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో హాజరు కావాలని కోరారు.

ముగిసిన జిల్లా స్థాయి చెస్ టోర్నీ


రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులతో నిర్వాహకులు

వరంగల్ స్పోర్ట్స్, సెప్టెంబరు 2 : తెలంగాణ చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి చెస్ పోటీలు ముగిశాయి. అండర్-11 బాల బాలికల విభాగంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి చెస్ పోటీలల్లో 70 మంది బాలబాలికలు పాల్గొన్నట్లు క్రీడా పోటీల నిర్వహణ కార్యదర్శి కన్నా తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన నలుగురు బాలురు, నలుగురు బాలికలను ఈనెల చివరి వారంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న అండర్-11 చెస్ పోటీలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిటర్స్ ప్రేమ్‌సాగర్, శ్రీనివాస్ వైశాలి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

-రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు:

- బాలుర విభాగంలో డీ అభినవ్‌సాయి, ఆయుష్, అద్విక్, జితేశ్
- బాలికల విభాగంలో జాన్సీ, వైష్ణవి, అస్మిత, అక్షయ







జనగామ జిల్లా చిలుపూరు మండలం పల్లగుట్టలో కోతకు గురైన రోడ్డు



భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో వరద నీటిలో మునిగిన వరి పొలాలు



వర్ధన్నపేట మండలం ఇల్లంద శివారులో ఆకేరువాగు ఉప్పొంగడంతో కోతకు గురవుతున్న ప్రాంతం

వాన బీభత్సం.. తీరని నష్టం

5వ పేజీ తరువాయి

నుంచి సోమవారం ఉదయం వరకు ఈ దారిని పోలీసులు మూసివేశారు. చిన్నచిన్న వాహనాలనే అనుమతించారు. దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేసిన తర్వాత మధ్యాహ్నం నుంచి ఆర్టీసీ బస్సుల రాకపోకలు కొనసాగాయి. జంపన్నవాగు, దయ్యాలవాగులో వరద ఉధృతి తగ్గుముఖం పడుతోంది. ఆదివారం తాడ్వాయి, ఏటూరు నాగారం, గోవిందరావుపేట మండలాల్లో 6కేంద్రాలను ఏర్పాటుచేసి 489 మందిని తరలించారు. సోమవారం మూడు పునరావాస కేంద్రాలను తెరిచి 293 మందికి ఆశ్రయం కల్పించారు. తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ పిడుగుపాటుకు ఒకరు, కాల్వపల్లిలో వరద నీటిలో మునిగి మరో యువకుడు మరణించగా.. శనివారం సాయంత్రం ఇదే మండలం బందాల వద్ద 17మేకలు వరదలో కొట్టుకుపోయాయి. ఇదే మండలంలో వరద ఉధృతికి 16 విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. అధికారులు క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాల ప్రకారం.. 18 ఇళ్లు పాక్షికంగా దెబ్బతినగా ఓ ఇల్లు పూర్తిగా నేలమట్టమైంది. నాలుగు చోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. పంట నష్టంపై వ్యవసాయాధికారులు సర్వే చేస్తున్నారు. వాగుల తీరంలో వరి చేలలో ఇసుక మేటలు వేయగా ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు మండలాల్లో మిరపనారు దెబ్బతింది. మేడారం వద్ద జంపన్న వాగు ఉధృతి ఆదివారం కంటే సోమవారం కాస్త తగ్గింది.

- హనుమకొండ జిల్లాలో సుమారు రూ.20 కోట్ల వరకు నష్టం జరిగినట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. పూర్తిస్థాయిలో పరిశీలన తర్వాత ఈ నష్టం ఇంకా ఎక్కువగా ఉండవచ్చునని చెబుతున్నారు. సోమవారం హనుమకొండ జిల్లాలో 6.95 సెమీ వర్షపాతం నమోదైంది. కానీ శనివారం రాత్రి ఆదివారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా పడిన వర్షంతో రోడ్లు ఎక్కువగా దెబ్బతిన్నాయి. చాలా చోట్ల రోడ్లపై గుంతలు పడ్డాయి. కొన్ని చోట్ల కోతకు గురయ్యాయి. దీంతో రోడ్లు భవనాల శాఖ అధికారులు ఉదయం జిల్లాలో పర్యటించి రోడ్లను పరిశీలించి సుమారు రూ.10 కోట్ల వరకు నష్టం జరిగినట్టు అంచనా వేశారు. ఇక జిల్లాలో చిన్నవి పెద్దవి సుమారు 1000 చెరువులు ఉండగా అవన్నీ నిండుకుండలను తలపిస్తున్నాయి. పలు చెరువులకు గండ్లు పడగా.. కొన్నిటికి కట్టలు దెబ్బతిన్నాయి. నీటిపారుదల శాఖ అధికారులు వీటికి తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశారు. ప్రాథమిక అంచనా ప్రకారం చెరువులకు సుమారు రూ. 5 కోట్ల వరకు నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. ఇక పంథిని, అయినవోలు మండలాల్లో 18విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగాయి. ఒక చోట ట్రాన్స్‌ఫార్మర్ పడిపోయింది. మరికొన్ని చోట్ల లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. అనేక చోట్ల పొలాల్లోకి నీరు చేరింది. దీంతో వరి, పత్తి, మొక్క జొన్న పంటలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.



మహబూబాబాద్ మండలం వీఎస్ లక్ష్మీపురం వద్ద పెద్ద చెరువుకు గండిపడడంతో తెగిపోయిన బీటీరోడ్డు

- వరంగల్ జిల్లాలో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, మొత్తం 3,806మంది రైతులు సాగు చేస్తున్న 6,533 ఎకరాల్లో పంట నీట మునిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. నెక్కొండ మండలంలోని 8 గ్రామాల్లో 2,465మంది రైతుల సాగు చేస్తున్న 1,950 ఎకరాలలో వరి, 2,250 ఎకరాల్లో పత్తి, 410 ఎకరాల్లో మొక్కజొన్న కలిపి 4,610 ఎకరాల్లో పంట నీటమునిగిందని అధికారులు పేర్కొంటున్నారు. చెన్నరావుపేట మండలంలోని 13 గ్రామాలకు చెందిన 1,341 మంది రైతులు సాగు చేస్తున్న 1,008 ఎకరాల వరి, 735 ఎకరాల పత్తి, 180 ఎకరాల మొక్కజొన్న కలిపి 1,923 ఎకరాలలో పంట నీటమునిగిందని అంచనా వేశారు. పలుచోట్ల ముంపు బాధితులను ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీసులు, డీఆర్ఎఫ్ బృందాలు పునరావాస కేంద్రాలకు తరలించారు. వరంగల్ నగరంలో జలమయమైన కాలనీల బాధితులకు పునరావాస కేంద్రాల్లో రెండు రోజుల నుంచి వారికి అన్నపానియాలు అందిస్తున్నారు. ఆదివారం జలమయమైన పలు రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు తగ్గముఖం పట్టింది. వరంగల్ మండలం పరిధిలో ముంపు కాలనీవాసులను ఆదివారం పునరావాస కేంద్రాలకు తరలించారు. వరంగల్‌లోని మర్వాడీ భవన్‌లో 150 మంది, శుభం గార్డెన్ 50మంది, కరీమాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 220 మందికి పునరావాసం కల్పించారు. 19వ డివిజన్ గాంధీనగర్‌లో ఇళ్లలోకి నీరు చేరడంతో మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు చొరవతీసుకుని రెండు రోజుల నుంచి బాధితులకు ఆహారం అందిస్తున్నారు.
- జనగామ జిల్లాలో ఆదివారం కురిసిన వర్షంతో స్వల్ప నష్టం వాటిల్లింది. పలు మండలాల్లో సుమారు 278 ఎకరాల్లో వరి, పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. వర్షపు నీరు కారణంగా పలు చోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సోమవారం పర్యటించారు. ఆయా మండలాల్లో అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నష్టం అంచనాను పరిశీలించారు. రోడ్లు ధ్వంసమైన చోట్ల తాత్కాలికంగా పునరుద్ధరణ పనులు చేపట్టారు. వర్షం కారణంగా పలు చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా అధికారులు పునరుద్ధరించారు. జిల్లాలో 12 చోట్ల ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వివిధ మండలాల్లో 6చోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. చెట్లు విరిగిపడడంతో జిల్లావ్యాప్తంగా 22 స్తంభాలు, 2 ట్రాన్స్‌ఫార్మర్లు, ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయి.
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం తేలికపాటి వర్షం పడగా 28.2 మిల్లీమీటర్లు సగటు వర్షపాతం నమోదైంది. పలు మండలాల్లో ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గంగారం అలుగువాగు, పోతులవాయి బొర్రవాగు, ఒడిపిలవంచ ఎర్ర వాగు, మల్లారం అలుగు వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఎగువన ఉన్న కడెం, శ్రీపాదఎల్లంపల్లి ప్రాజెక్టుల నుంచి లక్షలాది క్యూసెక్కుల వరదనీటిని కిందకి వదిలేస్తుండటంతో దామెరకుంట వద్ద గోదావరి, మానేరు నదులు ఉప్పొంగుతున్నాయి. గోపాల్‌పూర్ వాగు ఉప్పొంగి పరీవాహక ప్రాంతంలోని వరి పొలాలు, పత్తి చేలన్నీ మునిగిపోయాయి. దీంతో పాటు పలు మండలాల్లోని వరి, పత్తి చేలల్లోకి భారీగా వరద నీరు చేరడంతో పంటలకు నష్టం వాటిల్లుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

మల్హర్ మండలంలోని తాడిచర్ల ఓసీపీలో భారీ వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. రెండు రోజుల్లో 12 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.50 లక్షల ఓబీ వెలికితీత పనులు జరగాల్సి ఉండగా ఇవి స్తంభించిపోయాయి. ఓసీపీలోకి వరద నీరు భారీగా వచ్చి చేరడంతో మోటార్ల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నారు. అలాగే భూపాలపల్లి సింగరేణి ఏరియాలో భారీ వర్షాలకు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్-2,3లలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది రహదారులు బురదమయం కావడంతో యంత్రాలు కదలలేని పరిస్థితి నెలకొంది. క్వారీలలో వర్షపు నీరు నిలవడంతో బొగ్గు వెలికి తీయడం సాధ్యపడలేదు. మూడు రోజులలో వర్ష ప్రభావంతో ఓసీ-2,3 ప్రాజెక్ట్ నుంచి సుమారు 17వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగిందని అధికారులు తెలిపారు. దీంతో సింగరేణికి సుమారు రూ. 60 కోట్లు నష్టం వచ్చిందని వివరించారు.



ఇంటికన్నె సమీపంలో ముమ్మరంగా జరుగుతున్న రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు

యుద్ధ ప్రాతిపదికన ట్రాక్ మరమ్మతులు

- ఇంటికన్నె వద్ద 8 పొక్లెయినర్లతో వేగంగా పనులు
- పరిశీలించిన రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

కేసముద్రం, సెప్టెంబరు 2 : సికింద్రాబాద్-విజయవాడ సెక్షన్‌లోని కేసముద్రం-ఇంటికన్నె రైల్వేస్టేషన్ల మధ్య వరద ప్రవాహానికి ట్రాక్ కొట్టుకుపోయిన ప్రాంతంలో మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. ఇంటికన్నె సమీపంలో 418 కిలోమీటరు వద్ద పెద్దమోరీ వరద ఉధృతికి 30 మీటర్ల పొడవున రైల్వే ట్రాక్ ధ్వంసమై పట్టాలు గాలిలో వేలాడుతున్నాయి. ఇదే ప్రాంతంలో అక్కడక్కడ పట్టాల కింద కంకర, మట్టి వరద నీరు కొట్టుకుపోయింది. ఫలితంగా శనివారం రాత్రి నుంచి సికింద్రాబాద్-విజయవాడ సెక్షన్ల మధ్య రైళ్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో రైల్వే డివిజన్ స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఆదివారం సాయంత్రం నుంచే మరమ్మతు పనులను చేపట్టారు. సోమవారం ఉదయం నాటికి వరద తగ్గుముఖం పట్టడంతో 8 ప్రొక్లెయినర్లతో రైలు కట్టను పునరుద్ధరిస్తున్నారు. ఈ పనులు పగలు, రాత్రి నిరంతరాయంగా కొనసాగేలా రైల్వే శాఖ ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సోమవారం మరమ్మతు పనులను పరిశీలించారు. మంగళవారం వరకు రైల్వే ట్రాక్ పునరుద్ధరించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా కేసముద్రంలో నిలిచిపోయిన సంగమిత్ర ఎక్స్‌ప్రెస్ రైళ్లకు చెందిన ప్రయాణికులు సుమారు 6వేల మందిని 76ఆర్టీసీ బస్సుల్లో ఆదివారం అర్ధరాత్రి కల్లా వరంగల్‌కు తరలించారు. కేసముద్రం రైల్వే స్టేషన్‌లో రాత్రి వేళలో ప్రయాణికులకు, రైల్వే సిబ్బందికి స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్వింటా అన్నం వండించి భోజనం అందించారు.

నెక్కొండ స్టేషన్‌ను సందర్శించిన రైల్వే జీఎం

నెక్కొండ : దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సోమవారం వరంగల్ జిల్లా నెక్కొండ రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. భారీ వర్షాలకు నెక్కొండ-కేసముద్రం రైల్వేస్టేషన్‌ల మధ్య దెబ్బతిన్న రైల్వే ట్రాక్ మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక రైలులో నెక్కొండకు వచ్చిన జీఎం తొలుత నెక్కొండ రైల్వే స్టేషన్‌లో పరిసరాలను పరిశీలించారు. అనంతరం నెక్కొండ నుంచి టవర్ కారులో ట్రాక్ మరమ్మతు జరుగుతున్న కేసముద్రం వెళ్లారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జీఎం వెంట డీఆర్ఎం భరతేశ్‌కుమార్ జైన్, ఇతర రైల్వే అధికారులు, సిబ్బంది ఉన్నారు.



ఇంటికన్నె వద్ద ట్రాక్ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

మరమ్మతు చేస్తుండగా ఉద్యోగికి గాయాలు..

నెక్కొండ- కేసముద్రం రైల్వే స్టేషన్ల మధ్య దెబ్బతిన్న రైల్వేట్రాక్ మరమ్మతు పనులు చేస్తున్న క్రమంలో సోమవారం నెక్కొండకు చెందిన ఓహెచ్ఈ ఉద్యోగి ఆర్.సురేష్ తీవ్ర గాయాలైనట్టు రైల్వే అధికారులు తెలిపారు. మైలురాయి నెంబరు 418 వద్ద విద్యుత్ లైన్ల మరమ్మతు చేస్తుండగా ఎలక్ట్రికల్ స్ప్రింగ్ కట్‌అయి సురేష్‌కు తగలడంతో గాయాలయ్యాయన్నారు. దీంతో అక్కడే ఉన్న డోర్నకల్ రైల్వే డాక్టర్ ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం కాజీపేట రైల్వే ఆస్పత్రికి తరలించారు.

మత్తడి పోస్తున్న పాకాల



మత్తడి పోస్తున్న పాకాల చెరువు

ఖానాపురం, సెప్టెంబరు 2 : పాకాల సరస్సు చెరువు మత్తడి పోస్తోంది. వర్షాలతో గరిష్ఠ నీటిమట్టాన్ని చేరుకుంది. 30.3 అడుగుల పూర్తి సామర్థ్యం కాగా రెండు రోజులుగా రెండున్నర అడుగుల మేర అలుగు పోస్తోంది. దీంతో అశోక్‌నగర్ శివారులోనిలో లెవల్ కాజ్‌వేపై నుంచి పాకాల వాగు ప్రవహించడంతో నర్సంపేట నుంచి పాకాల మీదుగా కొత్తగూడకు రాకపోకలు సోమవారం కూడా నిలిచిపోయాయి.

అధైర్యం వద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది

- అధికారులు సేవా దృక్పథంలో పనిచేయాలి
- ముందస్తు ప్రణాళికతో తగ్గిన నష్టం
- ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

మహబూబాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో వరద ముంపు ప్రాంతాలను సోమవారం ఆమె పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించారు. జిల్లా కేంద్రంతో పాటు నెల్లికుదురు మండలం రావిరాల, మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం, కేసముద్రం, బయ్యారం మండలాల్లో పర్యటించి దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలను పరిశీలించారు. ఆయా మండలాల్లో ప్రజలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకితభావం, సేవా దృక్పథంలో పనిచేయాలని సూచించారు. జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడంతో ప్రాణ, ఆస్తి నష్టం భారీగా తగ్గిందని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, చెరువులు, కుంటలు ప్రమాదకర స్థాయిలో ఉండడంతో అటువైపు ప్రజలు వెళ్లకుండా చూడాలని పోలీసులకు సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఫైమెన్ కమిటీ వేసి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. వర్షాలతో కూలిన ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నిరంతరాయంగా ప్రజలకు వర్ష సమాచారం చేరవేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

తాగునీరు, పారిశుధ్యంపై శ్రద్ధ చూపాలి

తాగునీరు, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని మంత్రి సీతక్క వివరించారు.



మహబూబాబాద్-మరిపెడ రోడ్డులోని పురుషోత్తమయగూడెం వద్ద ధ్వంసమైన జాతీయ రహదారి

ధ్వంసమైన మానుకోట-మరిపెడ రోడ్డు

పరిశీలించిన మంత్రి సీతక్క



పురుషోత్తమయగూడెం వద్ద ధ్వంసమైన జాతీయ రహదారిని పరిశీలిస్తున్న మంత్రి ధనసరి సీతక్క

మహబూబాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ జిల్లాలో జలప్రళయంతో మూడు చోట్ల జాతీయ రహదారులు కోతకు గురయ్యాయి. నష్టం సుమారు రూ.85 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. ప్రధానంగా మహబూబాబాద్-మరిపెడ మార్గంలోని పురుషోత్తమయగూడెం హైలెవల్ వంతెనకు మానుకోట వైపు జాతీయ రహదారి 365 ఒక కిలోమీటర్ అప్రోచ్ రోడ్డు కిలోమీటర్ మేర కొట్టుకుపోయింది. నష్టం రూ.10 కోట్ల మేరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోపక్క మహబూబాబాద్ నుంచి కురవి మీదుగా ఖమ్మం వెళ్లే జాతీయ రహదారిలోని ముల్కలపల్లి హైలెవల్ వంతెన 8 పిల్లర్ల పైన స్లాబ్ కొట్టుకుపోయింది. నష్టం సుమారు రూ.70 కోట్ల వరకు ఉంటుందని అంచనా కడుతున్నారు. నెల్లికుదురు మండలంలోని మరో జాతీయ రహదారిపై కొట్టుకుపోయిన రోడ్డు నష్టం రూ.5 కోట్ల వరకు ఉంటుందని చెబుతున్నారు. సమాచారం అందుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క స్వయంగా జిల్లాలో సోమవారం అధికారులతో కలిసి సుడిగాలి పర్యటనలు నిర్వహించారు. నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని అధికారులను ఆదేశించారు.

మంత్రి పర్యటన సాగిందిలా..

మంత్రి సీతక్క మహబూబాబాద్ జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల్లో సోమవారం విస్తృతంగా పర్యటించారు. తొలుత జిల్లా కేంద్రంలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఆమె మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలో ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించారు. నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో వరద బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కేసముద్రం మండలకేంద్రంలోని ఎన్టీఆర్‌నగర్, సంతోష్‌నగర్, బయ్యారం మండలంలోని పాకాల ఏరు, పందిపంపుల వాగు, సుద్దరేవువాగు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రాంచంద్రాపురంలో వర్షానికి కూలిన ఇంటి యజమానురాలికి ఆర్థిక సాయం అందించారు. తొలుత సొసైటీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారంపై వినతి పత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు భూక్య మురళీనాయక్, కోరం కనకయ్య, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్, ఆర్డీవో అలివేలు, కాంగ్రెస్ నాయకులు సోమేష్, రాంమ్మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంరెడ్డి, యాదవరెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది పనితీరు భేష్

- టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి
- విరిగిన విద్యుత్ స్తంభాలు, సబ్‌స్టేషన్ల పరిశీలన



మహబూబాబాద్ మున్నేరు వాగు వద్ద విరిగిన విద్యుత్ స్తంభాలను పరిశీలిస్తున్న టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబరు 2: భారీ వర్షాలు సృష్టించిన విధ్వంస సమయంలోనూ రాత్రి, పగలు శ్రమించి విద్యుత్ సిబ్బంది పని చేయడం భేష్ అని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా జమాండ్లపల్లి, బయ్యారం, గుంద్రాతి మడుగు వద్ద మున్నేరు, పాకాల, ఆకేరు, పాలేరు వాగుల వద్ద వివిధ ప్రదేశాల్లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ఆకేరు, పాలేరు, పాకాలవాగు పరిసర ప్రాంతాల్లో నీట మునిగిన ట్రాన్స్‌ఫార్మర్ల పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. అలాగే 33/11కేవీ విద్యుత్ స్తంభాల స్థానంలో శాశ్వత పరిష్కార టవర్ల ప్రతిపాదనను పంపాలన్నారు. దాదాపు 700స్తంభాలు, 106 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని తెలిపారు. సుమారు రూ.35లక్షల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. బయ్యారం, కొత్తపేట సెక్షన్ పరిధిలోని బ్రిడ్జి కింద మునిగిన స్తంభాలను, ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. ఎంత వరద వచ్చినా నీట మునగకుండా ఉండేందుకు ట్రాన్స్‌ఫార్మర్లకు గద్దెలను నిర్మించాలన్నారు. గుంద్రాతి మడుగు ఫీడర్ పరిధిలో విరిగిన స్తంభాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. త్వరితగతిన పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని సూచించారు. గూడూరు సబ్‌స్టేషన్‌ను పరిశీలించి పునఃనిర్మాణానికి ప్రతిపాదనలను పంపాలన్నారు. మరిపెడ మండలం ఉల్లెపల్లి సబ్‌స్టేషన్‌ను చార్జ్ చేశామన్నారు. పట్టణ పరిధి, గ్రామాల్లో మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట విద్యుత్ ఎస్ఈ నరేష్, డివిజనల్ ఇంజనీర్లు పి.విజయ్, సునిత, ఏడీఈలు కవిత, ప్రశాంత్, ఏఈలు సంగీత, నవ్య, సుమన్, భోజ్యా నాయక్ ఉన్నారు.

ఆకేరు వాగులో గల్లంతైన మోతీలాల్ మృతదేహం లభ్యం



మోతీలాల్ మృతదేహం

మరిపెడ రూరల్, సెప్టెంబరు 2: ఖమ్మం జిల్లా గేట్‌కారేపల్లి గంగారం తండాకు చెందిన తండ్రి, కూతురు నూనావత్ మోతీలాల్(60), నూనావత్ అశ్విని కారులో హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో ఆదివారం తెల్లవారుజామున మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం వద్ద ఉన్న ఆకేరు వాగు ఉధృతిలో గల్లంతైన విషయం తెలిసిందే. వాగు ఉధృతి తగ్గాక బాల్ని ధర్మారం శివారు పామాయిల్ తోటలో నూనావత్ అశ్విని మృతదేహం లభించింది. ఇక మోతీలాల్ మృతదేహం ఆకేరు వాగులోని కిలోమీటరు పరిధిలో సోమవారం లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

విజయవాడ వరదల్లో మహాముత్తారం మండల వాసి గల్లంతు



లక్ష్మీరాజు (ఫైల్)

మహాముత్తారం, సెప్టెంబరు2: ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో సంభవించిన వరదల్లో భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలానికి చెందిన ఓ యువకుడు గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉట్లపల్లికి చెందిన బీసుల లక్ష్మీరాజు(19) ఇదే గ్రామానికి చెందిన మరో ఐదుగురు యువకులతో కలిసి విజయవాడలోని ఓ ఫ్లెక్సీ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. విజయవాడకు పది కిలో మీటర్ల దూరంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి ఆదివారం సహచరులతో వెళ్లాడు. వాగు దాటుతుండగా లక్ష్మీరాజుతోపాటు విజయవాడకు చెందిన మరో యువకుడు గల్లంతయ్యారు. లక్ష్మీరాజు గల్లంతైన విషయాన్ని అతడి యజమాని ఫోన్ ద్వారా కుటుంబ సభ్యుల కు సోమవారం తెలియజేశాడు. ఈ నేపథ్యంలో మంత్రి శ్రీధర్‌బాబును గ్రామస్థులు కలిశారు. గాలింపు చర్యలు ముమ్మరం చేసేలా అక్కడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరారు.



పవన్ అభిమానుల రక్తదానం



వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 2: సినీనటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు నగరంలో నిర్వహించారు. జెమిని థియేటర్‌లో ప్రత్యేకంగా సినిమా ప్రదర్శనను ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఉమ్మడి జిల్లా పవన్ కల్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి బాలుగౌడ్ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం నిర్వహించారు. పలు చోట్ల పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్జున్‌గౌడ్, చాపర్తి రాజేష్, సయ్యద్ సోహెల్, బత్తిని అనిల్, అర్షిత, కోటి, సాయి పాల్గొన్నారు.

విద్యుత్ లైన్లకు మరమ్మతులు


రామాలయం వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు

శంభునిపేట, సెప్టెంబరు 2 : విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎన్పీడీసీఎల్ డీఈ శెంకేశి మల్లికార్జున్ సూచించారు. సోమవారం రంగశాయిపేట, ఏజే మిల్స్ సర్కిల్స్‌ల పరిధిలోని మొరాయించిన ట్రాన్స్‌ఫార్మర్‌లను మార్చారు. పలు ట్రాన్స్‌ఫార్మర్‌లకు మరమ్మతులు చేశారు. సర్కిల్ పరిధిలోని పలు ట్రాన్స్‌ఫార్మర్‌లు, విద్యుత్ లైన్‌లకు మరమ్మతులు చేశారు.

ఉర్సు గుట్టలో పునరావాసం..

ఖిలావరంగల్, సెప్టెంబరు 2: లోతట్టు ప్రాంతాలైన 34,35 డివిజన్‌లోని మైసయ్య నగర్, పాడిమల్లారెడ్డి నగర్, భూపేష్‌నగర్, శివనగర్, 18వ డివిజన్‌లోని చెన్నారెడ్డికాలనీ, శాలినీనగర్, గాంధీనగర్, ఆర్ఎస్‌నగర్, తదితర ప్రాంతాల వారికి ఉర్సుగుట్టవద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల కరీమాబాద్‌తో పాటు క్రిస్టియన్‌కాలనీలోని అంబేడ్కర్ భవన్‌లలో పునరావాస కేంద్రాన్ని ప్రభుత్వ ఏర్పాటు చేసింది. సోమవారం పునరావాస కేంద్రాలనుంచి కొందరు గుడిసేవాసులు వచ్చి తమ ఇళ్ళల్లో నిలిచి వర్షపు నీటిని తొలగించుకుంటున్నారు.

ఇల్లు కూలి వృద్ధురాలికి గాయాలు

వర్షానికి ఖిలావరంగల్ మధ్యకోటలో ఇల్లు కూలి గూడూరు వెంకటనర్సమ్మకు తలకు గాయాలయ్యాయి. వృద్ధురాలిని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబసభ్యులు కోరారు. ఆమెను కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు నలిగంటి బెబ్బులి, దయానంద్, పుట్ట సరస్వతి, దామోదర్, తదితరులు పరామర్శించారు.

ముంపు ప్రాంతాల్లో సీపీఎం పర్యటన


మైసయ్యనగర్‌లో సీపీఎం నాయకుల పరామర్శ

ఖిలావరంగల్, సెప్టెంబరు 2: నగరంలోని లోతట్టు ప్రాంతాల గుడిసెవాసులకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల, సపింగారపు బాబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో ముంపునకు గురైన మైసయ్యనగర్, డీకే నగర్, మట్ల స్వామ్రాజ్యం నగర్, గుడిసే ప్రాంతాలను పరిశీలించారు. నిత్యావసరాలు తడిసిన వారికి 50కిలోల బియ్యం, రూ.25వేల సాయం అందిచాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆరూరి కుమార్, డి.సాంబమూర్తి, ఉదయ్, వి.దుర్గయ్య, సింగారపు ప్రకాశ్, టి. భవానీ, ఉదయశ్రీ స్వాతి, వెంకటలక్ష్మి, టి.మల్లయ్య పాల్గొన్నారు.

వరద బాధితులకు భోజన వసతి..


భోజనం అందిస్తున్న కాంగ్రెస్ నేతలు

కాశిబుగ్గ, సెప్టెంబరు 2: కాశిబుగ్గ గాంధీనగర్ వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ నేతలు అండగా నిలిచారు. ఇండ్లలోకి నీరువచ్చి ఇబ్బందులు పడుతున్న స్థానికులకు ఆది, సోమవారాల్లో ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. మంత్రి కొండా సురేఖమురళీ దంపతుల ఆదేశాల మేరకు బాధితులకు సహాయ సహకారాలు చేపట్టినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నేతలు కూచన రవీందర్, శేషు, సాయి కుమార్, ప్రశాంత్, రాజేష్ పాల్గొన్నారు.

పేపర్స్ బాయ్స్‌కు రెయిన్ కోట్‌ల పంపిణీ

శంభునిపేట, సెప్టెంబరు 2 : ప్రతీ రోజు దిన పత్రికలను ఇంటింటికి చేర వేసే పేపర్ బాయ్స్‌కు లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ వారియర్స్ క్లబ్ అధ్యక్షుడు శేర్ల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రెయిన్ కోట్‌లను పంపిణీ చేశారు. రంగశాయిపేట, శంభునిపేట, ఉర్సు ప్రాంతాలలోని పేపర్ బాయ్స్ వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకే 20 మందికి అందించామని అనిల్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ కందికొండ కుమారస్వామి, నాగపూరి కిరణ్, డాక్టర్ ఆకారపు రాజగోపాల్ పాల్గొన్నారు.

తగ్గిన వాన


మత్తడి పోస్తున్న సంగెం మండలంలోని ఎల్గూరుచెరువు

- తేరుకుంటున్న ఓరుగల్లు
- పునరావాస కేంద్రాల్లో ఆహారం అందజేత
- నగరంలో సాగుతున్న సహాయక చర్యలు
- 6,533 ఎకరాల్లో పంట నష్టం


నెక్కొండలో నీటమునిగిన పంటను చూపుతున్నరైతులు

వరంగల్ సిటీ, సెప్టెంబరు 2: జిల్లాలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, సోమవారం వర్షం గెరువు ఇవ్వడంతో తేరుకుంటోంది. సోమవారం జిల్లా వ్యాప్తం మబ్బుపట్టి ఉన్నా భారీ వర్షం కురవకపోవడంతో ప్రజలు కాస్త ఊరట చెందారు. అయితే పలు చోట్ల స్వల్పంగా వానపడింది. కాగా, ముంపు బాధితులను ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీసులు, డీఆర్ఎఫ్ బృందాలు పునరావాస కేంద్రాలకు తరలించారు. వరంగల్ నగరంలో జలమయమైన కాలనీల బాధితులకు పునరావాస కేంద్రాల్లో రెండు రోజుల నుంచి వారికి అన్నపానియాలు అందిస్తున్నారు. ఆదివారం ప్రధానదారులైన హంటర్ రోడ్డు, కాశిబుగ్గ రోడ్డుపై మూడడుగుల మేరకు వరదనీరు ప్రవహించగా సోమవారం వరద నీరు తగ్గముఖం పట్టింది. వరంగల్ అండర్‌బ్రిడ్జి వద్ద నడుముల లోతు నీరు నిలువగా డీఆర్ఎఫ్ సిబ్బంది మోటార్లతో ఆ నీటిని తొలగించడంతో రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. ఆదివారం అలుగు పారిన భద్రకాళీ చెరువు, కోట చెరువు, చిన్నవడ్డేపల్లి చెరువు తగ్గుముఖం పట్టింది. పొంగి పొర్లిన బొందివాగు కూడా ఉధ్రితి తగ్గింది. అలాగే ఖానాపురం మండలం పాకాల చెరువు, నల్లబెల్లి మండలంలో రంగరాయ చెరువు, వర్ధన్నపేట మండలం ఉప్పరపెల్లి, దమ్మన్నపేట చెరువు, నర్సంపేట మండలం మాధన్నపేట చెరువు, మొగ్దుంపురం చెరువు, పర్వతగిరి మండలంలోని పోల్కమ్మ చెరువు, బూర్లమ్మ చెరువు, దుగ్గొండి మండలంలో పెద్దచెరువు, తిమ్మంపేట చెరువు, గుండ చెరువు, సంగెం మండలం ఎల్గూరురంగంపేట చెరువు ఇలా అనేక చెరువులు అలుగు పోస్తున్నా, ఉధ్రిత మాత్రం తగ్గింది. పలుచోట్ల రోడ్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి. చెరువులు, కుంటలు తెగిపోయిన దాఖలాలు లేవని ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు.

పునరావాస కేంద్రాలు

వరంగల్ మండలం పరిధిలో ముంపు కాలనీవాసులను ఆదివారం పునరావాస కేంద్రాలకు తరలించారు. వరంగల్‌లోని మర్వాడీ భవన్‌లో 150 మంది, శుభం గార్డెన్ 50మంది, కరీమాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 220 మందికి పునరావాసం కల్పించారు. 19వ డివిజన్ గాంధీనగర్‌లో ఇళ్లలోకి నీరు చేరడంతో మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు చొరవతీసుకుని రెండు రోజుల నుంచి బాధితులకు ఆహారం అందిస్తున్నారు.

తేరుకుంటున్న జనాలు

రెండు రోజులపాటు కురిసిన భారీ వర్షాలకు జనం అతులాకుతులమయ్యారు. సోమవారం రోజంతా మబ్బుపట్టి ఉండడం, వర్షం లేకపోవడంతో జనాలు తేరుకున్నారు. శని, ఆదివారం కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన కాలనీలు సోమవారం నాటికి వరద ప్రవాహం తగ్గడంతో బాధితులు పునరావాస కేంద్రాల నుంచి తిరిగి ఇళ్లకు చేరారు. ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు, బియ్యం, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు, బట్టలు నీటిలో కొన్ని కొట్టుకు పోయాయి కొన్ని తడిసి పోవడంతో కన్నీరుమున్నీరయ్యారు.

పంట నష్టం అంచనా..

జిల్లాలో పంట నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. నెక్కొండ మండలంలో 8గ్రామాలు, చెన్నారావుపేట మండలంలో 13గ్రామాలు మొత్తం 21గ్రామాల్లో 3,806 మంది రైతులు సాగు చేస్తున్న 6,533 ఎకరాల్లో పంట నీట మునిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. నెక్కొండ మండలంలోని 8 గ్రామాల్లో 2,465మంది రైతుల సాగు చేస్తున్న 1,950 ఎకరాలలో వరి, 2,250 ఎకరాల్లో పత్తి, 410 ఎకరాల్లో మొక్కజొన్న కలిపి 4,610 ఎకరాల్లో పంట నీటమునిగిందని అధికారులు పేర్కొంటున్నారు. చెన్నరావుపేట మండలంలోని 13 గ్రామాలకు చెందిన 1,341 మంది రైతులు సాగు చేస్తున్న 1,008 ఎకరాల వరి, 735 ఎకరాల పత్తి, 180 ఎకరాల మొక్కజొన్న కలిపి 1,923 ఎకరాలలో పంట నీటమునిగిందని అంచనా వేశారు.

మండలాల వారీగా వర్షపాతం

సంగెం	100.0 మి.మీ
చెన్నారావుపేట	80.2మి.మీ
వర్ధన్నపేట	86.6మి.మీ
నెక్కొండ	70.4మి.మీ
ఖిలావరంగల్	84.2మి.మీ
రాయపర్తి	69.4మి.మీ
పర్వతగిరి	60.4మి.మీ
గీసుగొండ	49.8.మి.మీ
వరంగల్	41.4మి.మీ
ఖానాపురం	20.2మి.మీ
నర్సంపేట	15.8మి.మీ
నల్లబెల్లి	10.8మి.మీ
దుగ్గొండి	7.6మి.మీ

లోతట్టు ప్రాంతాల పరిశీలన


ముంపు ప్రాంతంలో పరిశీలిస్తున్న కార్పొరేటర్

ఆటోనగర్, సెప్టెంబరు 2: గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి గ్రేటర్ వరంగల్‌లోని 21, 23వ డివిజన్‌లోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. 21వ డివిజన్‌లోని మొయిన్‌పుర, రహ్మత్‌పుర, తిలక్‌రోడ్, కాశిబుగ్గ లోతట్టు ప్రాంతాలు వరద దాటికి ముంపునకు గురైనట్లు కార్పొరేటర్ మహమ్మద్ పుర్ఖాన్ తెలిపారు. 23వ డివిజన్‌లోని తుమ్మలకుంట, 80ఫీట్ల రోడ్డు, మార్కండేయ వీధి భారీ వర్షానికి రోడ్లపై వరద నీరు నిలవడంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు కలిగినట్లు, కొత్తవాడ ప్రాంతంలోని రోడ్లపై భారీ గుంతలు ఉండటంతో వర్షపు నీరు చేరిందని మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి తెలిపారు.

పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరం


మందులు అందజేస్తున్న కార్పొరేటర్ రవి

కరీమాబాద్, సెప్టెంబరు 2: భారీ వర్షాల కారణంగా నగరంలోని అండర్ రైల్వేగేటు ప్రాంతంలోని 32, 40వ డివిజన్‌లోని పలు కాలనీ ప్రజలు ఇప్పటికీ పునరావాస కేంద్రాల్లోనే ఉన్నారు. 32వ డివిజన్‌లోని బీఆర్‌నగర్, ఎన్ఎన్‌నగర్, రాజీవ్‌కాలనీకి చెందిన సుమారు 120 కుటుంబాలు, 250 మంది ప్రజలు, 40వ డివిజన్‌లోని డీకే నగర్ వాసులు కరీమాబాద్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఉన్నారు. వీరికి గ్రేటర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో భోజనాలు అందజేస్తున్నారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో బాధితులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు.

సీకేఎం ఆస్పత్రిలో అన్నదానం

ఆటోనగర్, సెప్టెంబరు 2: అన్నిదానాల్లోకెల్ల అన్నదానం ఎంతో గొప్పదని శ్రీమాత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి నన్నపు సంజీవరావు అన్నారు. దేశాయిపేటలోని సీకేఎం ఆస్పత్రిలో సంస్థ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంజీవరావు మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పేదలు పనులకు వెళ్లకుండా ఇబ్బంది పడుతున్నారని, వారికోసం అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు ముద్దసాని మల్లిక, ఉపాధ్యక్షులు నల్లెల రాజేందర్, సభ్యులు కె.కళ, ఎం.శారద, నీలారపు శ్రీనివాస్, జి.రమేశ్ పాల్గొన్నారు.


పేదప్రజలకు అన్నదానం చేస్తున్న శ్రీమాత స్వచ్ఛంద సంస్థ సభ్యులు

సహాయక కేంద్రాల్లో దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఏసీపీ నందిరాంనాయక్

మట్టెవాడ, సెప్టెంబరు 2: వరంగల్ మట్టెవాడ పోలీసు స్టేషన్ పరిధిలోని పోతననగర్ రోడ్‌లోని సహాయక కేంద్రాల్లో ఉన్న ప్రజలకు వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపి దుప్పట్లను పంపిణీ చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నగరంలోని పలు కాలనీలలో వరద నీరు చేరింది. ముంపు ప్రాంతాలను కార్పొరేషన్ డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు సహాయక కేంద్రాలకు తరలించారు. వరంగల్ హంటర్‌రోడ్‌లోని ఎన్‌టీ ఆర్‌నగర్, సాయినగర్, బృందావన్ కాలనీ, సంతోషిమాత కాలనీ వరదనీరు పూర్తి స్థాయిలో తగ్గలేదు. ఎన్‌టీఆర్ నగర్‌లో వరదనీరు రెండు ఫీట్ల వరకు నిలిచి ఉంది. సాయి నగర్ కాలనీలో సంతోషిమాత కాలనీలో క్రమంగా వరద నీరు తగ్గుతోంది. వరంగల్ హంటర్‌రోడ్ బొందివాగులో వరదనీరు ప్రవహిస్తోంది.

ఘనంగా అమావాస్య పూజలు


కాశిబుగ్గ కాశీ విశ్వేశ్వరాలయంలో, రంగశాయిపేట భవానీ శంకరాలయంలో ప్రత్యేక పూజలు

వరంగల్ కల్చరల్, సెప్టెంబరు 2: భాద్రపద మాసం ప్రారంభం, సోమవారంఅమావాస్య సందర్భంగా దేవాలయాల్లో అమావాస్య పూజలు నిర్వహించారు. ములుగురోడ్‌లోని గణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో నవగ్రహ నక్షత్ర ఆయుష్య హోమం నిర్వహించారు. అనంతరం సామూహికంగా శ్రీలలితా సహస్ర నామ పారాయణం, కుంకుమ పూజలు నిర్వహించారు. ఎంజీఎం సెంటర్‌లోని శ్రీరాజరాజేశ్వరి ఆలయంలో శృంగేరి శంకరమఠం శ్రీశారదా మాతకు, రామన్నపేటలోని శ్రీవాసవీ మాతకు, దుర్గేశ్వరాలయం, రామలింగేశ్వరాలయం, ఆకారపు వారి గుడి, గీతాభవన్, సంతోషి మాత దేవాలయంలో, కరీమాబాద్‌లోని శ్రీలలితామాత ఆలయం పూజలు జరిగాయి. ఎంజీఎం సెంటర్‌లో, ఎంజీఎం ఆస్పత్రిలో, సీకేఎం ఆస్పత్రిలో, ఫలణి సేవా దళ్ వారిచే, అఖిల భాతర అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, త్రిశూల్ ఫౌండేషన్, ఇతర స్వచ్ఛంద సంస్థలచే దత్తక్షేత్రంలో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

- కాశిబుగ్గ : శ్రావణ మాసం చివరి సోమవారం, బహుళ అమవాస్య (పొలాల అమావాస్య) సందర్భంగా కాశిబుగ్గలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. పరమేశ్వరునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అర్చనలు నిర్వహించారు. 54కిలోల చక్కెర, 50కిలోల అన్నంతో అభిషేకించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుండేటి నరేందర్, మండల శ్రీరాములు, కొమురయ్య, వైకుంఠం, నాగమళ్ల పంచాక్షరయ్య, పోశాలు, వేముల నాగరాజు, చిన రాజు, రోజ, పున్నంచందర్, ప్రభాకర్, రమేష్ పాల్గొన్నారు.
- శంభునిపేట : రంగశాయిపేటలోని భవానీ శంకర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు శ్రీపాద మనోహర్, హరిప్రసాద్, పొడిశెట్టి నర్సింహప్రసాద్, బేల శ్యామ్‌సుందర్, రాగి శ్రీకాంత్, గోగికార్ శారద పాల్గొన్నారు. రంగశాయిపేటలో గల జ్యోతిర్లింగ దర్శన ప్రదేశం అయిన రామలింగేశ్వరాలయంలో అర్చకులు వెలిదె ప్రదీప్ శాస్త్రి, గంగు రాజేంద్రప్రసాద్ శర్మలు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ముత్తినేని రాంమ్మూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యం

పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్


రంగశాయిపేటలో సభ్యత్వ నమోదులో నాయకులు

శంభునిపేట, సెప్టెంబరు 2 : తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ అన్నారు. 41వ డివిజన్ అధ్యక్షుడు కర్నె వాసుదేవ్ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ స్థాయి సభ్యత్వ సన్నాహక సమావేశం నిర్వహించారు. రంజిత్, రవీందర్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బూత్ అధ్యక్షుడు ప్రతీ బూత్‌లో 200కు మించి సభ్యత్వాలను నమోదు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో గందె గోపి, సాంబరాజు మురళీకృష్ణ, జనార్దన్, సుదర్శన్, రమేష్, తిరుపతి, మంద బాబురావు, దేవేందర్, మురళీ, రవి పాల్గొన్నారు. రంగశాయిపేటలోని బీజేపీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు అర్జున్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్ పాల్గొని కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరామోజు మోహనాచారి, బక్కి రంజిత్, ఆరె కార్తిక్, చాపల నాగరాజు, దేడె పరమేశ్, దారబోయిన అనిల్, క్యాతం రంజిత్, రఘు, దుబ్యాల అశోక్, బోయిని రాజు, కత్తి సోని పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు నివాళి

కాశిబుగ్గ, సెప్టెంబరు 2: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు సోమవారం నివాళులర్పించారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా కాశిబుగ్గ కూడలిలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చిలువేరు శ్రీనివాస్, తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను భాస్కర్, ప్రేమ్‌కుమార్, వస్కుల విజయ్, రఘు, ఆయూబ్, ఉదయ్, శ్రీను, సాగర్ పాల్గొన్నారు.

● శంభునిపేట : వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా 42వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి వైఎస్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జినుక రమేష్, మునుకుంట్ల చంద్రమౌళి, శెంకేశి అనిల్ కుమార్, బొలుగొడ్డు అనిల్, విలాసాగరం శ్రీనివాస్, శిరీష్, సుమన్, మల్లయ్య, శివ, నవీన్ వైఎస్ అభిమానులు పాల్గొన్నారు.


కాశిబుగ్గలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు


మొక్కులు చెల్లిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాదర్, ఎమ్మెల్యేలు తదితరులు

భక్తులతో కిటకిటలాడుతున్న ఉర్సు

- హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్

కాజీపేట, సెప్టెంబరు 2: హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా ఉర్సు ఉత్సవం రెండో రోజు సోమవారం భక్తులతో కిటకిటలాడింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా దేశవ్యాప్తంగా పీఠాధిపతులు, భక్తులు మహిళా భక్తులు పెద్దఎత్తున హాజరై దర్గాను సందర్శించి మొక్కులు చెల్లించారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌తోపాటు ఇతర బీఆర్ఎస్ నాయకులు ర్యాలీగా వచ్చి చాదర్ కప్పి మొక్కులు చెల్లించారు. సోమవారం రాత్రి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ దర్గాను దర్శించి దర్గాపై పూలు చల్లి చాదర్‌కప్పి మొక్కులు చెల్లించారు. స్పీకర్‌తో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, కాంగ్రెస్ నేత స్వర్ణ పాల్గొన్నారు.

వాహనదారులకు జరిమానా

మట్టెవాడ, సెప్టెంబరు 2: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో 33 మంది వాహనదారులకు సోమవారం వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డ 33మంది వాహనదారులకు రూ.58,200 జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ముగ్గురు వాహనదారులకు రూ.4,500జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.



వరంగల్ రూరల్

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

దుగ్గొండి, సెప్టెంబరు 2 : మండలంలోని గిర్నిబావి చైతన్య ఉన్నత పాఠశాలలో 2003-2004లో పదో తరగతి చదివిన విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యా ర్థులు కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు బైరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు బొనగాని రవీందర్, పరుపాటి రఘోత్తంరెడ్డి, నాంపెల్లి కొంరయ్య, ఆరె ప్రసాద్ రెడ్డి, బైరెడ్డి జీవన్‌రెడ్డి, మొగలి, శ్రీనివాస్, రాజయ్యలను ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు సన్మానం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజునాయక్, రాజ్‌కిశోర్, రాజేందర్, సుమన్, ఓంప్రసాద్, రమేశ్, వీరన్న, కళ్యాణి, శ్రీకాంత్,సతీష్, జ్యోతి, రజిత, ఏకాంబ్రం, గోపి, అమరేందర్, రవీందర్, శంకర్, స్వామి పాల్గొన్నారు.

నాగయ్యపల్లి బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



నాగయ్యపల్లి బ్రిడ్జిని పరిశీలిస్తున్న రేవూరి

గీసుగొండ, సెప్టెంబరు 2 : మనుగొండ, నాగయ్యపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జిని కొద్ది సంవత్సరాల క్రితం నిర్మించగా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వరద ఉధృతికి బ్రిడ్జి నిర్మించిన పక్కనే రోడ్డు కొట్టుకుపోయింది. దీనిని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన ట్రాక్టర్‌ను స్వయంగా నడుపుకుంటూ వెళ్లి మనుగొండ సమీపంలోని నర్సింహచెరువు కట్టను పరిశీలించారు. మనుగొండ, నాగయ్యపల్లి గ్రామాల మధ్య రాకపోకలకు అంతరా యం కలుగకుండా తాత్కాలిక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నర్సింహచెరువు మరమ్మతులను చేపట్టాలని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, సీఐ బాబులాల్, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రమేష్, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, నాయకులు కొమ్ము శ్రీకాంత్, వీరగోని రాజ్‌కుమార్, రాజు, రాంబాబు, బాబు పాల్గొన్నారు.

● సంగెం : వరద ఉధృతికి తెగిన కల్వర్టు వద్ద నిర్మించిన తాత్కాలిక రోడ్డు పనులు వెంటనే చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నార్లవాయి క్రాస్ రోడ్డు వద్ద తెగిన కల్వర్టు వద్ద గల తాత్కాలిక రోడ్డును అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించి మాట్లాడారు. వర్షంతో నల్లబెల్లి-మొండ్రాయి గ్రామాల మధ్య తాత్కాలిక రోడ్డు వరదకు కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిందన్నారు. కాట్రపల్లి-వెంకటాపురంల మధ్య రోడ్డు తెగి రాకపోకలకు అంతరాయం ఏర్పడిందన్నారు. మండలంలో నష్టంపై అంచనాలను తయారుచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సంగెం ఎంపీడీవో కాసర్ల రవీందర్, తహసీల్దార్ రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంటు మెట్టుపల్లి రమేష్, నాయకులు జనగాం రమేష్, కందకట్ల నరహరి, నర్సింహనాయక్ పాల్గొన్నారు. కాగా, ఎల్గూరురంగంపేటలో నిర్మించిన అండర్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీరు నిల్వడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో సంగెం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో మోటార్ల ద్వారా నీటి తోడి రాకపోకలను పునరుద్ధరించారు.

రంగాయచెరువు ప్రాజెక్టుతో నష్టం జరగదు

● ఆయా గ్రామస్థులు ఆందోళన చెందొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, సెప్టెంబరు 2 : రంగాయ చెరువు ప్రాజెక్టుతో ఏ ఒక్క గ్రామానికి నష్టం జరగదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందవద్దని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని రుద్రగూడెంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడారు. నీటి పారుదల సమీక్షా సమావేశంలో రంగయ్య చెరువు ప్రాజెక్టు వన్ టీఎంసీ నీటితో 36 ఎకరాలకు నీరందుతుని సూచించానని తెలిపారు. దీంతో ముంపు గ్రామాలను ఖాళీ చేస్తారని, రైతుల భూములు పోతాయని ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేయడం, ప్రభుత్వాన్ని విమర్శించడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క గ్రామానికి హానీ చేయదన్నారు. ఒక వేళ ప్రాజెక్టు మంజూరైతే ఇంజనీర్ అధికారుల సర్వేతో, ఆయా గ్రామాల ప్రజల రైతుల అనుమతితో ఎలాంటి నష్టం జరుగకుండా అంతా సవ్యంగా జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందవద్దని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్, చిట్యాల తిరుపతిరెడ్డి, మామిండ్ల రాజిరెడ్డి, ఆజ్మీర తరిపుతి, గాదె కరుణాకర్, బేతి భరత్, పురుషోత్తం సురేష్, వక్కల రమేష్, దేగల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందలో ఎమ్మెల్యే నాగరాజు పర్యటన

వర్ధన్నపేట రూరల్, సెప్టెంబరు 2 : మండలంలోని ఇల్లందలో సోమవారం ఎమ్మెల్యే నాగరాజు పర్యటించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో పర్యటించారు. ఎస్సీ కాలనీ, వివేకా నంద కాలనీ, శివనగర్ వీధుల్లో తిరిగి ప్రజలతో మాట్లాడి సహాయక చర్యలపై అధికారులను ఆరాతీశారు. ఊర చెరువు కట్టను పరిశీలించి, కాలువ, తూములను మరమ్మతుచేయాలని ఆదేశించారు. కడారిగూడెంవెళ్లే రహదారి నుంచి వచ్చే నీటిని ఎక్కడ ఆగకుండా కాలువ వెడల్పు చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, చోటే, కుమారస్వామి పాల్గొన్నారు.

తగ్గిన వాన

» తేరుకుంటున్న ఓరుగల్లు
» పునరావాస కేంద్రాల్లో ఆహారం అందజేత
» నగరంలో సాగుతున్న సహాయక చర్యలు
» 6,533 ఎకరాల్లో పంట నష్టం



మత్తడి పోస్తున్న సంగెం మండలంలోని ఎల్గూరుచెరువు



నెక్కొండలో నీటమునిగిన పంటను చూపుతున్నరైతులు

వరంగల్ సిటీ, సెప్టెంబరు 2: జిల్లాలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, సోమవారం వర్షం గెరువు ఇవ్వడంతో తేరుకుంటోంది. సోమవారం జిల్లా వ్యాప్తం మబ్బుపట్టి ఉన్నా భారీ వర్షం కురవకపోవడంతో ప్రజలు కాస్త ఊరట చెందారు. అయితే పలు చోట్ల స్వల్పంగా వానపడింది. కాగా, ముంపు బాధితులను ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీసులు, డీఆర్ఎఫ్ బృందాలు పునరావాస కేంద్రాలకు తరలించారు. వరంగల్ నగరంలో జలమయమైన కాలనీల బాధితులకు పునరావాస కేంద్రాల్లో రెండు రోజుల నుంచి వారికి అన్నపానియాలు అందిస్తున్నారు. ఆదివారం ప్రధానదారులైన హంటర్ రోడ్డు, కాశిబుగ్గ రోడ్డుపై మూడడుగుల మేరకు వరదనీరు ప్రవహించగా సోమవారం వరద నీరు తగ్గుముఖం పట్టింది. వరంగల్ అండర్‌బ్రిడ్జి వద్ద నడుముల లోతు నీరు నిలువగా డీఆర్ఎఫ్ సిబ్బంది మోటార్లతో ఆ నీటిని తొలగించడంతో రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. ఆదివారం అలుగు పారిన భద్రకాళీ చెరువు, కోట చెరువు, చిన్నవడ్డేపల్లి చెరువు తగ్గుముఖం పట్టింది. పొంగి పొర్లిన బొదివాగు కూడా ఉద్రితి తగ్గింది. అలాగే ఖానాపురం మండలం పాకాల చెరువు, నల్లబెల్లి మండలంలో రంగరాయ చెరువు, వర్ధన్నపేట మండలం ఉప్పరపెల్లి, దమ్మన్నపేట చెరువు, నర్సంపేట మండలం మాధన్నపేట చెరువు, మొగ్దంపురం చెరువు, పర్వతగిరి మండలంలోని పోల్కమ్మ చెరువు, బూర్లమ్మ చెరువు, దుగ్గొండి మండలంలో పెద్దచెరువు, తిమ్మంపేట చెరువు, గుండ చెరువు, సంగెం మండలం ఎల్గూరురంగంపేట చెరువు ఇలా అనేక చెరువులు అలుగు పోస్తున్నా, ఉద్రిత మాత్రం తగ్గింది. పలుచోట్ల రోడ్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి. చెరువులు, కుంటలు తెగిపోయిన దాఖలాలు లేవని ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు.

పునరావాస కేంద్రాలు

వరంగల్ మండలం పరిధిలో ముంపు కాలనీవాసులను ఆదివారం పునరావాస కేంద్రాలకు తరలించారు. వరంగల్‌లోని మర్వాడీ భవన్‌లో 150 మంది, శుభం గార్డెన్ 50మంది, కరీమాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 220 మందికి పునరావాసం కల్పించారు. 19వ డివిజన్ గాంధీనగర్‌లో ఇళ్లలోకి నీరు చేరడంతో మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు చొరవతీసుకుని రెండు రోజుల నుంచి బాధితులకు ఆహారం అందిస్తున్నారు.

తేరుకుంటున్న జనాలు

రెండు రోజులపాటు కురిసిన భారీ వర్షాలకు జనం అతులాకుతులమయ్యారు. సోమవారం రోజంతా మబ్బుపట్టి ఉండడం, వర్షం లేకపోవడంతో జనాలు తేరుకున్నారు. శని, ఆదివారం కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన కాలనీలు సోమవారం నాటికి వరద ప్రవాహం తగ్గడంతో బాధితులు పునరావాస కేంద్రాల నుంచి తిరిగి ఇళ్లకు చేరారు. ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు, బియ్యం, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు, బట్టలు నీటిలో కొన్ని కొట్టుకు పోయాయి కొన్ని తడిసి పోవడంతో కన్నీరుమున్నీరయ్యారు.

పంట నష్టం అంచనా..

జిల్లాలో పంట నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. నెక్కొండ మండలంలో 8గ్రామాలు, చెన్నారావుపేట మండలంలో 13గ్రామాలు మొత్తం 21గ్రామాల్లో 3,806 మంది రైతులు సాగు చేస్తున్న 6,533 ఎకరాల్లో పంట నీట మునిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. నెక్కొండ మండలంలోని 8 గ్రామాల్లో 2,465మంది రైతుల సాగు చేస్తున్న 1,950 ఎకరాలలో వరి, 2,250 ఎకరాల్లో పత్తి, 410 ఎకరాల్లో మొక్కజొన్న కలిపి 4,610 ఎకరాల్లో పంట నీటమునిగిందని అధికారులు పేర్కొంటున్నారు. చెన్నరావుపేట మండలంలోని 13 గ్రామాలకు చెందిన 1,341 మంది రైతులు సాగు చేస్తున్న 1,008 ఎకరాల వరి, 735 ఎకరాల పత్తి, 180 ఎకరాల మొక్కజొన్న కలిపి 1,923 ఎకరాలలో పంట నీటమునిగిందని అంచనా వేశారు.

మండలాల వారీగా వర్షపాతం

సంగెం	100.0 మి.మీ
చెన్నారావుపేట	80.2మి.మీ
వర్ధన్నపేట	86.6మి.మీ
నెక్కొండ	70.4మి.మీ
ఖిలావరంగల్	84.2మి.మీ
రాయపర్తి	69.4మి.మీ
పర్వతగిరి	60.4మి.మీ
గీసుగొండ	49.8.మి.మీ
వరంగల్	41.4మి.మీ
ఖానాపురం	20.2మి.మీ
నర్సంపేట	15.8మి.మీ
నల్లబెల్లి	10.8మి.మీ
దుగ్గొండి	7.6మి.మీ

వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళి



నర్సంపేటలో వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, సెప్టెంబరు 2 :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, కౌన్సిలర్ బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.మార్కెట్‌చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీసెల్ అధ్యక్షుడు తిరుపతి, మాజీ సర్పంచ్ రజనీభారతి, జిల్లా మహిళాప్రధాన కార్యదర్శి పద్మాబాయి. పట్టణ మహిళా అధ్యక్షురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని వరంగల్ రోడ్‌లో గల వైఎస్ఆర్ విగ్రహానికి రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బూర సుదర్శన్, రాంబాబు, దినేశ్, కట్టయ్య, శ్రీనివాస్, రాజేందర్, రణధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

● చెన్నారావుపేట: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల నాయకుడు కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సయ్యగౌడ్. విజేందర్. రాజు, జోరు వీరయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.

● పర్వతగిరి: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్య క్షుడు శ్రీనివాస్‌నాయక్, నాయకులు మహేంద్ర, సునీల్‌రావు, గంగాధర్‌రావు, రాంచందర్, పూర్ణ చందర్, సురేందర్, రవి, సుల్తానా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

● దుగ్గొండి : తిమ్మంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమేశ్,నాయకులు ఆగయ్య, బాలయ్య, రఘుపతిరెడ్డి,భాస్కర్, నవీన్, నిరంజన్ రెడ్డి, శంకర్, భిక్షపతి, రవీందర్ రెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● రాయపర్తి : మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్, మచ్చ రమేష్ పాల్గొన్నారు.

● సంగెం: మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి నేతృత్వంలో రాజశేఖర రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంపణీ చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంటు రమేష్, యూత్ విభాగం అధ్యక్షుడు రాజు, నియోజకవర్గ అధికార ప్రతినిధి రమేష్, నాయకులు నరహరి, నాగరాజు, రాజేష్‌గౌడ్, రాజ్ కుమార్, సాంబయ్య, సదయ్య శ్రీకర్, రామకృష్ణ, నగేష్, కవిత పాల్గొన్నారు.

● గీసుగొండ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదప్రజల గుండెల్లో నిలిచిపోయిన చిరస్మరణీయుడని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. వైఎస్ వర్ధంతి సందర్భంగా గీసుగొండ, కొనాయిమాకులలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని వైఎస్ చిత్రపటానికి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వైఎస్ అభిమానులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు



నర్సంపేటలో వేడుకలను నిర్వహిస్తున్న జనసేన పార్టీ నాయకులు

నర్సంపేట టౌన్, సెప్టెంబరు 2 : పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగు శివకోటియాదవ్ ఆధ్వర్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీచేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రాజేందర్, రంజిత్, పృధ్వీరాజ్, క్రాంతి, షేక్‌హుస్సేన్ పాల్గొన్నారు.

వర్ధన్నపేట: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో జనసేన మండల యూత్ అధ్యక్షుడు కొండేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీచేశారు. అంబేడ్కర్ సెంటర్‌లో కేక్‌కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు పూజారి నరేష్, కృష్ణంరాజు, మేకల చరణ్, రోహిత్, సన్నీ, రాజు పాల్గొన్నారు.

చెరువులో పడి ఒకరి మృతి



శోభన్ (ఫైల్)

నర్సంపేట టౌన్, సెప్టెంబరు 2 : చెరువులో పడి ఓ మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన నర్సంపేట మండలం దాసరిపల్లి గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకున్నది. మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలిలా వున్నాయి. దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన రేగుల శోభన్(48) తో పాటు మరికొందరు మత్స్యకారులు చేపల వేట కోసం గ్రామ శివారులోని దాసరిపల్లి చెరువు మత్తడి వద్దకు వెళ్లారు. మత్తడి ప్రదేశంలో వలతో చేపలు పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. తోటి మత్స్యకారులు మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి కుటుంబ సభ్యులకు సమా చారం అందించారు. మృతునికి భార్య సౌందర్య కుమారుడు ఉన్నారు. ఈ విషయంపై నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తిని అడుగగా చెరువు లోపడి శోభన్ మృతి చెందిన విషయం వాస్తవ మేనని, మృతుని బంధువుల నుండి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి




ప్రమీల (ఫైల్)

దుగ్గొండి, సెప్టెంబరు 2 : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని గుడిమహేశ్వరంలో చోటు చేసుకొంది. ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు కథనం ప్రకారం... గుడిమహేశ్వరం గ్రామానికి చెందిన కూరతోట ప్రమీల(63) ఇంట్లో విద్యుత్ బోర్డు వద్ద టీవీ ఆన్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి విద్యుదాఘాతానికి గురైంది. దీంతో కుటుంబ సభ్యులు విద్యుషాక్‌గురైన ప్రమీలను దుగ్గొండి ఆస్పత్రి తీసుకపోతుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. మృతురాలి కుమారుడు రామస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఎల్గూరు చెరువు మత్తడి

సంగెం, సెప్టెంబరు 2 : మండలంలోని ఎల్గూరు చెరువు మత్తడి పడింది. సోమవారం ఉదయం చెరువు మత్తడి పడటంతో ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలోనే పెద్ద చెరువుల్లో రెండో చెరువుగా గుర్తింపు పొందింది. సోమవారం సాయంత్రానికి ఫీట్‌కు పైగా పోతున్నది.

పొలాల్లో ఇసుకమేటలు



బూర్గుమళ్లలో ఇసుకమేటలు వేసిన పొలం

పర్వతగిరి, సెప్టెంబరు 2: రెండురోజులుగా కురిసిన వర్షాలకు చెరువులు పొంగి ప్రవహించడంతో సమీపంలో నున్న పొలాల్లో ఇసుకమేటలు వేశాయి. చెరువులు, కుంట ల్లోని నీరు పొలాల మీదుగా వెళ్లి పొలాలన్నీ ఇసుకతో నిండి పోయాయి. మండలంలోని బూర్గుమళ్ల గ్రామంలో చెరువు కింద పొలాల్లో ఇసుకమేటలు వేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

జీపీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

● ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన రంగాపురంవాసి

ఖానాపురం, సెప్టెంబరు 2: మండలంలోని రంగాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి అబేదబేగంపై చర్యలు తీసుకోవాలని రంగాపురం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి శ్రీనివాసరావు సోమవారం ఎంపీడీవో భారతికి పిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పిల్లలకు సంబంధించిన పుట్టిన రోజు ధృవీకరణ పత్రాల కోసం పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేయగా 2024-25 సంవత్సరం ఇంటి పన్నులు కడితేనే సర్టిఫికెట్లు జారీ చేస్తానని ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ఇంటి పన్నులు ఏటా డిసెంబరు నెలలో పంట డబ్బులు రాగానే చెల్లిస్తున్నప్పటికీ, పన్నులు పెండింగ్ లేకున్నా ముందస్తుగానే ఇంటి పన్నులు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి పర్టిఫికెట్లకు లింకుపెట్టి ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. తనలాగే గ్రామంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైన అధికారులు విచారణ చేపట్టి సకాలంలో సర్టిఫికెట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సోమావతి అమావాస్య రుద్రాభిషేకాలు

నెక్కొండ, సెప్టెంబరు 2 : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో సోమావతి అమావాస్యను పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలను జరిపారు. ఆలయ అర్చకులు బీవీఎస్ శాస్త్రి ప్రత్యేక రుద్రాభిషేకాలను, పంచామృతాభిషేకాలను జరిపారు. ఆలయంలోని గోమాతను దర్శించుకొని భక్తులు పూజలు చేశారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు.

● చెన్నారావుపేట: మండల కేంద్రంలోని సిద్ధేశ్వరుని ఆలయంలోని సిద్ధేశ్వరున్ని సోమవారం సోమావతి అమావాస్యను పురస్కరించుకొని స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ స్వామి వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, పలు అభిషేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌ను సందర్శించిన అధికారులు

చెన్నారావుపేట, సెప్టెంబరు 2 : రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని ఉప్పరపల్లిలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను విద్యుత్ అధికారులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరాఫరాలో అంతరాయం లేకుండా చూడలన్నారు. విద్యుత్ సామగ్రి సరిపడా ఉందన్నారు. భారీ వర్షాలతో విద్యుత్ స్తంభాలు విరగటం, ఇన్సులేటర్లు దెబ్బతినటం వలన విద్యుత్ సరాఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలను అందించాలన్నారు. కార్యక్రమంలో నర్సంపేట డీఈ శ్రీధర్, ఏడీఈ లక్ష్మణ్, నెక్కొండ ఏడీఈ దుర్గామల్లేష్, ఏఈ జోగానంద్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షంతో 400 ఎకరాల్లో పంట నష్టం

● విద్యుత్ శాఖకు రూ.2లక్షల నష్టం
● ధ్వంసమైన రోడ్లు



నెక్కొండ-పెద్దకొర్పోలు మధ్య దెబ్బతిన్న రోడ్డుకు అడ్డంగా రిబ్బన్ ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

నెక్కొండ, సెప్టెంబరు 2 : మండలంలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సోమవారం వరకూ 300 ఎకరాల వరి, 100 ఎకరాల పత్తి, మిర్చి పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు. మండలంలోని రెడ్లవాడ, వెంకటాపురం, నెక్కొండ, పత్తిపాక, అప్పల్‌రావుపేట, మడిపల్లి, పెద్దకొర్పోలు, చిన్నకొర్పోలు గ్రామాల్లో పంటలు ఎక్కువగా దెబ్బతిన్నాయి. అలాగే పెద్దకొర్పోలు, మడిపల్లి, చంద్రగొండ, పనికర ప్రధాన రహదారులు వర్షం కారణంగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న రోడ్ల వెంట ప్రమాదాల నివారణకు గాను తహసీల్దార్ రాజ్‌కుమార్ సమక్షంలో రెవెన్యూ సిబ్బంది హెచ్చరిక రిబ్బన్స్ ఏర్పాటు చేశారు. నెక్కొండ, పత్తిపాక చెరువులకు గండ్లు పడడంతో ఐబీ అధికారులు తాత్కాలిక మరమ్మతులు జరిపారు. పనికర, ముదిగొండ గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోగా, వివిధ గ్రామాల్లోని 20వరకు విద్యుత్ ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయి. దీంతో విద్యుత్ శాఖకు రూ.2 లక్షల మేర నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ సరఫరాకు పదేపదే అంతరాయం కలుగుతుండడంతో వినియోగదారులు ఇబ్బందిపడాల్సి వస్తుంది. మండలంలోని చంద్రుగొండ, సూరుపల్లి, గుండ్రపల్లి, నాగారం, చిన్నకొర్పోలు, వెంకటాపురం, అప్పల్‌రావుపేట మార్గాల్లో వట్టివాగు పొంగిపొర్లుతుండటంతో ప్రజల రాకపోకలు నిలిచి ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వర్షం మరో రెండు రోజులు కొనసాగితే చెరువులు తెగే ప్రమాదం ఉందంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు.

వెంకటాపురం వాగులో చిక్కుకున్న ఆటో



నెక్కొండ, సెప్టెంబరు 2: మండలంలోని వెంకటాపురం గ్రామ సమీపంలోని వాగులో ఆదివారం రాత్రి కేసముద్రం నుంచి నెక్కొండ వైపు వస్తున్న ఆటో రిక్షా వరద తాకిడితో కొట్టుకు పోయినట్లు గ్రామస్థులు సోమవారం తెలిపారు. ఆటోలో డ్రైవర్ మాత్రమే ఉండగా ఆటో నీటిలో కొట్టుకుపోతుండంతో వరంగల్‌లోని లేబర్‌కాలనీకి చెందిన డ్రైవర్ అశోక్ ఆటో నుంచి బయటకు దూకి ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకుని ప్రాణాలను రక్షించుకున్నాడు. ఈ విషయాన్ని గ్రామస్థులకు తెలుపగా ఆటోను నీటినుంచి బయటకు తీశారు. ఆటో నీటిలో కొట్టుకుపోవడంతో ధ్వంసమైంది. కాగా, ఇదే వాగులో రెండు మోటర్ సైకిళ్లు కొట్టుకుపోయినట్లు గ్రామస్థులు తెలిపారు. మోటార్ సైకిళ్లు ఎవరికి చెందినవి అనే విషయం తెలియలేదు.

అనధికార భవన నిర్మాణాన్ని తొలగించాలి

నర్సంపేట, సెప్టెంబరు 2 : పట్టణంలోని 23వ వార్డులోని గంగపుత్ర సంఘం పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని తొలగించాలని కోరుతూ సోమవారం మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిణి సంధ్యారాణికి గంగపుత్ర సంఘం ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. రోడ్డు పక్కన అనధికారికంగా నిర్మిస్తున్న భవనం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు జీజుల సాగర్, చింతల టార్జన్, అంకాల మల్లికార్జున్, మెదరబోయిన శ్రీనివాస్, పూసయాకాంబరం, గుంటి సురేందర్, బయ్య వెంకన్న, అంకాల భారతి తదితరులు పాల్గొన్నారు.